

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 09-02-2026 సంపుటి :02 సంచిక : 121 పేజీలు :02 వెల : 3.00


# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి





## రేవంత్‌రెడ్డి పాలనలో బస్సు తప్ప అన్నీ తుస్సే

హరీశ్‌రావు సెటైర్లు




హామీల పేరుతో జనాన్ని మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో బస్సు తప్ప మిగతాదంతా తుస్సు

## ఎప్‌స్టీన్‌ను ఆయన ఎప్పుడూ కలవలేదు




దలైలామా కార్యాలయం ఖండన




హనుమకొండ, ఫిబ్రవరి 08: ఓటుకు నోటు కేసు చివరి దశకు వచ్చిన తరుణంలో తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో అగ్నిప్రమాదం జరగడంపై కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదంపై స్పందించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## విచారణ జరిపించాల్సిందే..

## మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా




నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో ఆదివారంనాడు సమీక్షా సమావేశం జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు.

# భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలి

మున్సిపల్ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. తాజాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు.జయశంకర్-భూపాలపల్లి, ఫిబ్రవరి 08: జీవిత కాలం పని చేసినా ఒక్కొక్కసారి పార్టీ టికెట్ రాదని.. అలా వస్తే అదే పెద్ద గుర్తింపు అని భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ బీ ఫారం వస్తే గెలుస్తామన్న వాతావరణం భూపాలపల్లిలో ఉందని వారికి తెలిపారు. ఆదివారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద భూపాలపల్లి బరిలో దిగిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో సీఎం మాట్లాడుతూ.. టికెట్ రాని వాళ్లకు ఆవేదన ఉంటుందన్నారు. వారితో సమన్వయం చేసుకొని పోవాలంటూ అభ్యర్థులకు సూచించారు. టికెట్ కోసం పోటీపడిన వాళ్లను నిర్లక్ష్యం చేయట్నద్దంటూ హితవు పలికారు.టికెట్ రాని వాళ్లను పార్టీ వదిలేయదని.. వాళ్లకు కాంగ్రెస్ న్యాయం చేస్తుందని వివరించారు. ఓటర్లను ఒకటికి నాలుగు సార్లు కలవాలని అభ్యర్థులకు స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారనే నమ్మకం కలిగించిన వాళ్లకే ప్రజలు ఓట్లు వేస్తారని తెలిపారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓటు అడగాల్సి ఉందన్నారు. కార్యకర్తల కోసం నాయకులు కష్టపడాల్సి ఉందని చెప్పారు. పార్టీని గెలిపించుకొని పనులు చేయించుకోవాలని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం



చేశారు. భూపాలపల్లిలో అన్ని సీట్లు గెలవాలంటూ అభ్యర్థులను ఆదేశించారు. పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేసే బాధ్యత తనదని అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సభలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతోపాటు స్థానిక ఎంపీ పాల్గొన్నారు.అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో.. : ఎమ్మెల్యే గండ్రభూపాలపల్లి జిల్లా పోతుందంటూ మున్సిపల్ ఎన్నికల వేళ.. బీఆర్ఎస్ అభ్యర్థులు అబద్ధాలు చెబుతున్నారంటూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మండిపడ్డారు. అబద్ధాలు పుట్టిందే బీఆర్ఎస్ పార్టీతో అని ఆయన ఎద్దేవా చేశారు. పాత రేషన్ కార్డులో పేర్లు ఎక్కించలేని పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల్లో సుమారు 200మంది డిస్మిసయ్యారని వారికి తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని స్పష్టం చేశారుమహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ లక్ష్యం: ఎంపీ కడియం కావ్యకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. అలాగే భూపాలపల్లికి రైల్వే లైన్ కావాల్సి ఉందన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వంలో ఉన్న వారికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.కొత్త భూభారతి చట్టంలో భూ సమస్యలు ఉండవు: మంత్రి పొంగులేటిసన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని 2వ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన పేదవారికి 100 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. పట్టణ ప్రాంతంలో చాలా చోట్ల భూములకు సరైన పత్రాలు లేవని తెలిపారు. కొత్త భూభారతి చట్టం ప్రకారం ఎటువంటి భూ సమస్య లేకుండా చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మీకు సంక్షేమ పథకాలు అందజేయడం వల్లే సర్పంచ్ ఎన్నికల్లో 68 శాతానికి పైగా గెలిచారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు.

# రేవంత్‌రెడ్డి పాలనలో-బస్సు తప్ప అన్నీ తుస్సే

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 8 :
సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల పేరుతో జనాన్ని మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో బస్సు తప్ప మిగతాదంతా తుస్సు అని ఎద్దేవా చేశారు. ఆడవాళ్లకు ఫ్రీ బస్సు అని చెప్పి, వాళ్ల భర్తలకు మాత్రం డబల్ టికెట్ రేట్లు పెట్టి బాదుతున్నారని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో గల బచ్చుగూడెంలో హరీశ్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.3 నిమిషాల్లో ఇంటికి చేరుకుంటారనుకుంటే.. పాలనను గాలికొదిలేశారు..కేసీఆర్ కిట్ బంద్, బతుకమ్మ చీరలు బంద్, గొర్రెల పంపిణీ బంద్, చేప పిల్లలు బంద్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్.. అన్నీ బంద్ పెట్టి పాలనను గాలికొదిలేశారని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ రూ. 2000 పెన్షన్ ఇస్తే.. రేవంత్‌రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. అక్కాచెల్లెళ్లకు నెలకు రూ. 2500 ఇస్తా అన్నారని.. ఇప్పుడు ఇచ్చారా..?, తులం బంగారం ఇస్తానన్నారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాలని నిరుద్యోగులను నట్టేట ముంచారని




మండిపడ్డారు. కాంగ్రెస్ చెప్పేవి ఉత్త మాటలు.. చేసేవి మోసాలేనని సెటైర్లు గుప్పించారు.కేసీఆర్ చేతిలోనే తెలంగాణ పదిలం..పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఉంటే ఎంత పదిలంగా ఉంటుందో.. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలో ఉంటే అంతే పదిలంగా ఉంటుందని హరీశ్‌రావు అన్నారు. మన తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే సురక్షితమని చెప్పుకొచ్చారు. ఇంకో రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని జనాలే చెబుతున్నారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారని.. రెండేళ్ల తర్వాత వాళ్లు ఉండేది బీఆర్ఎస్ ప్రభుత్వంలోనేనని అన్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మిగిలిన అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం బాధ్యత తాను తీసుకుంటానని మాటిచ్చారు. మనల్ని మోసం చేసిన రేవంత్‌రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పి.. కేసీఆర్‌కి విజయాన్ని కానుకగా ఇవ్వాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

తెలంగాణ
జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# ఎఫ్ఎస్ఎల్‌లో అగ్నిప్రమాదంపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరపాలి





**హనుమకొండ, ఫిబ్రవరి 08:**
హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్-ఎల్) కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డితో బీజేపీకి లాలూచీ లేకపోతే దర్యాప్తు చేయించాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూటిగా సవాల్ విసిరారు. ఆదివారం హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎఫ్ఎస్-ఎల్‌లో అగ్నిప్రమాదం సీఎం రేవంత్ పనేనని ఆరోపించారు. చలికాలంలో ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరుగుతాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పక్కా ప్రణాళికతో ఆధారాలు మాయం చేసేందుకు కుట్ర జరిగిందన్నారు. ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ తూతూమంత్రంగా వివరణ ఇచ్చారంటూ మండిపడ్డారు.
ఓటుకు నోటు కేసు నుంచి తప్పించుకునేందుకే ఇలా చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు కేటీఆర్. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో అంతా బిజీగా ఉన్న సమయంలో కుట్ర చేశారని విమర్శించారు. ముడంతస్తుల భవనంలో మంటలార్పేందుకు 3 గంటల సమయం పడుతుందా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం జరిగినప్పుడు కార్యాలయంలో విధుల్లో ఎవరూ లేకపోవడమేంటని ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. సీఎం కింద ఉన్న శాఖలో ఇలా జరగడమంటే.. ఏమనుకోవాలన్నారు. విచారణ చివరి దశకు రావడంతో సాక్ష్యాలు మాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.ఒక క్రిమినల్ ముఖ్యమంత్రి అయితే ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలకు తెలిసిందన్నారు. 2015లో కెమెరాల ముందు నగదుతో దొరికింది రేవంత్ రెడ్డి కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. జై తెలంగాణ అని నినాదం చేయని వ్యక్తి.. న్యూఢిల్లీలో నగదు బ్యాగ్‌లు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాడంటూ వ్యంగ్యంగా అన్నారు. పోలీసులను ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిగా వాడుకుంటున్నారని సీఎం రేవంత్ వైఖరిపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఓ పారిశ్రామికవేత్తను బెదిరింపులకు గురి చేశారని ఆరోపించారు.
ఓటుకు నోటు కేసు చివరి దశకు వచ్చిన తరుణంలో ఈ అగ్నిప్రమాదం జరగడంపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రమాదంపై స్పందించాలంటూ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కీలకమైన అనేక కేసుల ఆధారాలు ఈ మంటల్లో కాలిపోయాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసు నుంచి బయటపడేందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం చేయించారని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య బడే భాయ్ చోటే భాయ్ సంబంధం లేకుంటే న్యాయవిచారణ జరపాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని కీలక నేతల సూచనతోనే సుఫారి తీసుకొని రేవంత్ రెడ్డి ఈ విధంగా చేయించారా? అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు.

---

# మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ

నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారంనాడు సమీక్షా సమావేశం జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు.
మార్చి 31 కల్లా నక్సలిజానికి చెల్లుచీటీ : అమిత్‌షా రాయ్‌పూర్: వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో కేంద్రం చేపట్టిన వ్యూహం సత్ఫలితాలను ఇస్తోందని, ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (ఖూఎఊ ూ్తఘుత్ర) తెలిపారు. మరి కొద్ది వారాల్లో కేంద్రం ప్రకటించిన గడువు ముగుస్తుండటంతో రాయ్‌పూర్‌లో అమిత్‌షా ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. అనంతరం ఆ వివరాలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలియజేశారు.నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో అదివారంనాడు సమీక్షా సమావేశం



జరిపినట్టు అమిత్‌షా తెలిపారు. సెక్యూరిటీ టీమ్‌లను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీలు వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్టు చెప్పారు. మార్చి 31వ తేదీలోగా దేశంలో నక్సలిజాన్ని సంపూర్ణంగా నిర్మూలిస్తామని వివరించారు.రాయ్‌పూర్ అటల్ నగర్‌లోని ఒక హోటల్‌లో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ (అంతర్గత భద్రత) తదితరులు పాల్గొన్నారు. సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్స్, ఛత్తీస్‌గడ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.2024 నుంచి..ఛత్తీస్‌గఢ్‌లో 2024 నుంచి సెక్యూరిటీ బలగాలు పైచేయి సాధించాయి. 500 మందికి పైగా నక్సలైట్లు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. వీరిలో సీపీఐ (మావోయిస్టు) సీనియర్ నేత, ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు (బసవరాజు) సహా పలువురు కీలక నేతలున్నారు. ఇదే సమయంలో సుమారు 1,900 మంది నక్సల్స్‌ను అరెస్టు చేయగా, 2,500 మంది లొంగిపోయారు.

---

# ఎప్‌స్టీన్‌ను ఆయన ఎప్పుడూ కలవలేదు


లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు సంబధాలు ఉన్నాయంటూ మీడియాలో వస్తున్న వార్తలు, సోషల్ మీడియా పోస్టులను ఆయన కార్యాలయం తీవ్రంగా ఖండించింది.న్యూఢిల్లీ: లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్‌స్టీన్ తో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామా కు సంబంధాలు ఉన్నాయంటూ మీడియాలో వస్తున్న వార్తలు, సోషల్ మీడియా పోస్టులను ఆయన కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా ఎప్పుడూ కలవలేదని, ఆయన తరఫున మరెవరూ కూడా ఎప్‌స్టీన్‌తో సమావేశమయ్యేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపింది.'ఎప్‌స్టీన్ ఫైల్స్'లోని వివరాలు బహిర్గతం కావడం అమెరికాలో సంచలనమవుతోంది. పిల్లల లైంగిక వేధింపుల నిందితుడు, సీరియల్ రేపిస్ట్ ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయంటూ వివిధ దేశాల్లోని పలువురు సెలబ్రెటీలు, రాజకీయ నేతలు, ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు బహిర్గతమవుతున్నాయి. ఈ క్రమంలో దలైలామా పేరూ ప్రస్తావనకు రావడంతో ఆయన కార్యాలయం వెంటనే ఖండించింది. ఎప్‌స్టీన్‌ను దలైలామా కలవడం కానీ, మరొకరిని కలుసుకునేందుకు అనుమతించడం కానీ ఎప్పుడూ జరగలేదని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపిందిఅమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఇటీవల జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు చెందిన 30 లక్షలకు పైగా ఫైళ్లు విడుదల చేసింది. అందులో 2,000కు పైగా వీడియోలు, సుమారు లక్షా ఎనభై వేల ఫొటోలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మైక్రోసాఫ్ట్ సహ-వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, బిలియనీర్ ఎలాన్ మస్క్ వంటి పలువురి పేర్లు కూడా ఉన్నాయి. పేరు ఉన్నంత మాత్రాన తప్పు చేసినట్టు కాదని అధికారులు చెబుతున్నప్పటికీ ఆ పేర్లలో దలైలామా పేరు కూడా ఉండటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.ఎవరీ ఎప్‌స్టీన్‌జెఫ్రీ ఎప్‌స్టీన్ అమెరికాకు చెందిన ఫైనాన్షియర్. లైంగిక నేరాల దోషి. పెట్టుబడులు, ఫైనాన్షియల్ మేనేజిమెంట్ ద్వారా భారీగా సంపద కూడబెట్టాడు. హై-ప్రొఫైల్ క్లయింట్లకు పనిచేసేవాడు. బాలికలు, యువతులపై లైంగిక వేధింపులు, అక్రమ రవాణా కేసుల్లో దోషిగా తేలడంతో 2008లో ఫ్లోరిడాలో తొలిసారి ఆయన జైలుకు వెళ్లాడు. 2019లో ఫెడరల్ దర్యాప్తులో తిరిగి అరెస్టయ్యాడు. అయితే విచారణలో ఉండగానే జైలులో అనుమానాస్పద స్థితిలో మరణించాడు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# ఐమ్యాక్స్

## కొన్ని సన్నివేశాల్లోనే








'వారణాసి' చిత్రం గురించి హాలీవుడ్ మీడియాకు రాజమౌళి ఇచ్చిన ఇంటర్వ్యూల ద్వారా ఇప్పటికే పలు ఆసక్తికర విషయాలు తెలిశాయి.మహేశ్ బాబు 'వారణాసి' చిత్రం గురించి హాలీవుడ్ మీడియాకు రాజమౌళి ఇచ్చిన ఇంటర్వ్యూల ద్వారా ఇప్పటికే పలు ఆసక్తికర విషయాలు తెలిశాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాను ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో తీసుకురావడం గురించి ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 'వారణాసి' పుణ్య క్షేత్రంతో భారతీయులందరికీ ఎప్పటికీ ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. తెరపై అద్భుతమైన అనుభూతిని అందివ్వడం కోసమే ఈ చిత్రాన్ని ఆ ప్రాంతం నేపథ్యంలోనే తెరకెక్కిస్తున్నాను.ఈ చిత్రాన్ని ప్రేక్షకులకు ఏ ఫార్మాట్‌లో చూపిద్దాం అనే విషయంలో చాలా కసరత్తు చేశాం. ఎందుకంటే 'వారణాసి' సినిమా మొత్తం ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో ఉండదు. కీలక సన్నివేశాలు మాత్రమే ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో ఉంటాయి. అలా కొన్ని సన్నివేశాలు తప్ప మిగతా సినిమా మొత్తం మనకున్న సినిమా స్కోప్ థియేటర్ల ఫార్మాట్‌లోనే ఉంటుంది. ఈ క్రమంలోనే 'సినిమా స్కోప్ తెరల కోసం చిత్రీకరించి అసలు సిసలు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోకి మారుద్దామా? లేక మొత్తం ఐమ్యాక్స్‌లోనే తీసి ఆ తర్వాత సినిమా స్కోప్ తెరల కోసం మారుద్దామా' అనే చర్చలు జరిగేవి.'రెండు రకాల షాట్లను కలిపి చూపిద్దాం' అని ఆ చర్చల్లో వచ్చిన సలహా నాకు నచ్చలేదు. 'ప్రత్యేక సన్నివేశాలు వచ్చే సమయానికి ట్రూ ఐమ్యాక్స్‌లో ఉన్నది ఉన్నట్లు చూపిద్దాం' అని వివరించాను. ఇలా చేయడం ఎంత సవాల్‌తో కూడుకున్నదో ప్రేక్షకులకు తెలియజేయాలి. స్క్రీన్ రేషియోలో మార్పులు చేయడం ద్వారా ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని ఇవ్వచ్చని నేను నమ్ముతాను. దాన్ని వారికి ఇవ్వడానికే ఈ కష్టమంతా' అని పేర్కొన్నారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న 'వారణాసి' వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఉగాది సందర్భంగా విడుదలవుతోంది.